ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

అంబర్‌పేట్‌లో మొక్క నాటిన జి.కిషన్‌రెడ్డి

అంబర్‌పేట్, జూలై 11: పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. వనాలను పెంచుతూ పచ్చదనాన్ని కాపాడుకోవడానికి కలిసి కట్టుకుగా ముందుకు సాగాలని అన్నారు. అమ్మ పేరుతో మొక్కలు నాటాలని, చెట్లు పెంచాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం ఆయన బర్కత్‌పురలోని నగర బీజేపీ కార్యాలయం ఆవరణలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీజీపీకి శుభాకాంక్షలు..

తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – చిక్కడపల్లి

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, జూలై 11 : గాంధీనగర్ డివిజన్‌లోని సురభి పార్కు అభివృద్ధి, సుందరీకరణ పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గాంధీనగర్ డివిజ్ కార్పొరేటర్ ఎ.పావని అధికారులకు సూచించారు. గురువారం డివిజన్‌లోని సురభి పార్కును హార్టికల్చర్ అధికారులతో కలసి పరిశీలించారు. బీజేపీ నాయకుడు ఎ.వినయ్‌కుమార్, హార్టికల్చరల్ విభాగం సర్కిల్ మేనేజర్ భాస్కర్, సూపర్ వికాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

అచ్చుత్‌రెడ్డిమార్గ్‌లో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జూలై 11: అడిక్‌మెట్ డివిజన్ అచ్చుత్‌రెడ్డి మార్గ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేటర్ ఆస్పత్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇలాంటి మెగా వైద్య శిబిరాలను బస్తీలు, వెనకబడిన ప్రాంతాల్లో విరివిగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు అనంతుల దయాకర్, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షుడు నాగభూషణం, ముఠా జయసింహ, డాక్టర్ వై. మురళీధరుడు, అల్లాడి శ్రీనివాస్, జైహిందు, లింగప్రకాశ్, సుధాకర్, శరత్‌కుమార్, దివాకర్ కె.సురేందర్, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

'శకునాలు-వాటి ఫలితాలు' గ్రంథావిష్కరణ

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సోమంచి సత్యనారాయణ తదితరులు

ముషీరాబాద్, జూలై 11: తెలుగు రథం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో రచయిత కోటిపల్లి సుబ్బారావు రచించిన శకున శాస్త్ర సర్వస్వము 'శకునాలు-వాటి ఫలితాలు' గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సోమంచి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. కొంపెల్ల శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దమూర్తి, దాన సూర్యనారాయణ, నూనె వెంకటయ్య, రచయిత కోటిపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడలా అభివృద్ధి పనులు చేపడతాం..

కార్పొరేటర్ శశికళతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజాసింగ్

అబిడ్స్, జూలై 11: గోషామహల్ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి వాడ వాడలా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ అన్నారు. నియోజకవర్గం పరిధిలో రూ. 94.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు పాటు పడుతున్నామన్నారు. గుఫానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, శివ్‌మందిర్ వద్ద వాటర్ లైన్, పూసలబస్తీలో, సంతోష్‌మాతా మందిర్, జిన్సీ చౌరాహి, నయాబస్తీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. మంగళ్‌హాట్ కార్పొరేటర్ ఎం. శశికళ కృష్ణ, గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్, బీజేపీ నాయకులు సుధీర్, మురళి, గుణవంత్, సోమరాజ్, నరేశ్, అమర్‌దీప్, గణేశ్‌యాదవ్, యోగేశ్ ముదిరాజ్, బబ్లూ, నరహరి, రాంచందర్‌రావు, వివేక్, అశోక్, సురేశ్, రామకృష్ణ, నితిన్, బంటి పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

సుల్తాన్‌బజార్, జూలై 11 : ఒకరిపై దాడి చేసి గాయపర్చిన, పబ్లిక్‌లో న్యూసెన్స్ చేస్తున్న, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 5 గురిని నాంపల్లి పోలీసులు కోర్టులో హాజరుపరుచగా న్యాయ స్థానం జైలుతో పాటు జరిమానా విధించిన ఘటన గురువారం నాంపల్లి పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 7న నాంపల్లి కోర్టు సమీపంలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకలలో పాల్గొన్న ఆసిఫ్‌నగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ అకారణంగా విజయనగర్ కాలనీకి చెందిన నాగేశ్వర్‌రావుపై దాడి చేసిన ఘటనలో 11వ మెట్రొపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుచగా ప్రవీణ్‌కుమార్‌కు 3 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 5 వేల జరిమానా విధించారని తెలిపారు. అంతే గాక వాహనానికి నంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న ఆసిఫ్‌నగర్‌కు చెందిన మహ్మద్ జియాఉద్దీన్(26), ఖైరతాబాద్‌కు చెందిన ఎండీ షాబాజ్ లకు ఒక్కొక్కరికీ రూ.1,050 చొప్పున జరిమానా విధించారని అన్నారు. పబ్లిక్‌లో ఫొటోలు, వీడియోలు తీస్తూ న్యూసెన్స్‌కు పాల్పడుతున్న మెహిదీపట్నంకు చెందిన విజయ్‌కుమార్(18), శివప్రసాద్(19)లకు ఒక్కొక్కరికీ రూ.2,500 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని ఆయన తెలిపారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ..

జాంబాగ్ డివిజన్ పరిధిలోని ఝున్సీ స్కూల్ విద్యార్థులకు కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, రాజు, అనిల్, రవి, నర్సింగ్ పాల్గొన్నారు. – అబిడ్స్, జూలై 11

వేతనాల సమస్యపై సమావేశం..

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కృష్ణ ఆదిత్య, మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్, అదనపు కమిషనర్ గంగాధర్ తదితరులు

చిక్కడపల్లి,జూలై11 : ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయంలో గురువారం కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో మినిమం వేజెస్ పై ఐఎల్ఓ కోర్డినేషన్ కమిటీతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, అదనపు కమిషనర్ ఈ. గంగాధర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఐఎల్ఓ స్టడీ ప్రకారం మినిమం వేజెస్ పై చర్చించలేదని, మొదటి సారిగా తెలంగాణలో ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కోసం దేశంలోనే మొదటి సారి ఐఎల్ఓ సూచనలు తీసుకొని వాటి పై సమగ్రమైన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు శ్యామ్ సుందర్‌జాజు, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాట సభను జయప్రదం చేయండి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వినయ్‌కుమార్ తదితరులు

చిక్కడపల్లి, జూలై 11: ప్రజా పాటకు పరిపరి దండాలు పేరుతో ప్రజాకవి సుద్దాల హనుమంతు సాహిత్య జీవితం సమగ్ర రచనా పుస్తకావిష్కరణ, సాంస్కృతిక ఉత్సవాలను ఈ నెల 16 సాయంత్ర 5 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్‌వీకే కార్యదర్శి వినయ్‌కుమార్, టీపీఎస్‌కే అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, బి.వి.రాఘవులు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. బాలల సంఘం నాయకుడు సోమయ్య, కె.ఆనందాచారి, వాసు, కృష్ణారెడ్డి, సాలీమ, బుచ్చిరెడ్డి, మమత, సత్యనారాయణ పాల్గొన్నారు.

యూనియన్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఐఎన్‌టీయూసీ విజయం..

అబిడ్స్, జూలై 11 : మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఐఎన్‌టీయూసీ విజయం సాధిస్తుందని వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ అన్నారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ ఉద్యోగులందరికీ 125 గజాల స్థలం కేటాయించాలని, వారికి హెల్త్ కార్డులను జారీ చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. జీహెచ్‌ఎంసీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ సికింద్రాబాద్ కమిటీని నియమించారు. జోన్ జోనల్ ప్రెసిడెంట్‌గా కె రాజు, ఉపాధ్యక్షులు జి శ్రీనివాస్, ఎం.మోజెస్, ఏవీఎస్ గాంధీ, ప్రధాన కార్యదర్శిగా ఎం.రామకృష్ణ, అదనపు ప్రధాన కార్యదర్శిగా కె. శివకుమార్, మహిళా కమిటీ చైర్‌పర్సన్‌గా ఎల్.మేర్సీ, కె.రమేశ్, జితేందర్‌రెడ్డి, యాదగిరి, సురేశ్, సయ్యద్ ఇస్లాముద్దీన్, విజయ్‌కుమార్ యాదవ్, వి.నర్సింహన్ నియమితులయ్యారు.

వీఆర్ఓలను తిరిగి రెవెన్యూలోకి తీసుకోవాలని వినతి

ఎమ్మెల్సీ దానం నాగేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఓల సంఘం ప్రతినిధులు

ముషీరాబాద్, జూలై 11: తెలంగాణ రెవెన్యూ శాఖ నుంచి తొలగించిన వీఆర్ఓలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేలా, సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా వీఆర్ఓ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కలిసి వినతిపత్రం అందజేశారు. వీఆర్ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్‌రావు పిలుపు మేరకు ఎమ్మెల్యేలకు ఆ సంఘం నేతలు వినతి పత్రాలు అందజేశారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.విజయ్‌రావు, ప్రతినిధులు సీహెచ్ మనోహర్, విజయ్‌కుమార్, పాక రాజు, కే రాజు, కృష్ణంరాజు ఉన్నారు.

జాక్ చైర్మన్ గోల్కొండ సతీశ్ ఆధ్వర్యంలో..

ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న రెవెన్యూ ఆఫీసర్స్ జాక్ చైర్మన్ గోల్కొండ సతీశ్ తదితరులు

సుల్తాన్‌బజార్, జూలై 11 : వీఆర్‌వోలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకురావడంతో రెవెన్యూ వ్యవస్థ బలోపే తమవుతుందని తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జాక్ చైర్మన్ గోల్కొండ సతీశ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఆయన నివాసంలో జాక్ సభ్యులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. రెవెన్యూ శాఖలో రెవెన్యూ సిబ్బందిని పెంచి ప్రజలకు మెరుగైన సేవలను అందించే విధంగా రద్దయిన వీఆర్‌వోలను తిరిగి రెవెన్యూలోకి తీసుకురావడంతో సాధ్య మవుతుందని అన్నారు. వీఆర్‌వోల జాక్ అదనపు సెక్రటరీ పల్లె పాటి నరేశ్, జాక్ వైస్ చైర్మన్ చింతల మురళీ, నాయ కులు రాము, జాక్ హైదరాబాద్ కోశాధికారి శేఖర్, మేడ్చల్ జాక్ నాయకులు శ్రీ హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్వాన్‌లో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

కార్వాన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం దారుస్సలాంలోని పార్టీ కార్యాలయంలో కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, ఒవైసీని కలిసి నియోజకవర్గంలో ఇటీవల కలెక్టర్, జోనల్ కమీషనర్, ఇతర అధికారులు చేసిన పర్యటనల గురించి వివరించారు. గోల్కొండ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, గోల్కొండ కాలేజీ, ప్రభుత్వ పాఠశాలల అభివృది తదితర అంశాలపై అధికారులకు వివరించడం జరిగిందని అసదుద్దీన్‌కు ఆయన తెలిపారు. వీటిపై తదుపరి చర్యల కోసం అధికారులతో చర్చిస్తానని ఎంపీ ఒవైసీ చెప్పారు. – మెహిదీపట్నం, జూలై 11

నాంపల్లి నియోజవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టండి

నాంపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల వేగం పెంచడంతో పాటు నూతన పనులను చేపట్టాలని ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అధికారులకు సూచించారు. గురువారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో సమీక్షాసమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించి వాటిని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అంతే కాకుండా పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. – మెహిదీపట్నం, జూలై 11

పార్కు గేటుకు తాళం వేశామనడం అవాస్తవం

ముషీరాబాద్, జూలై 11: రాంనగర్ డివిజన్ ఎస్ఆర్‌టీ పార్కులోకి స్థానికులు వెళ్లకుండా పార్కు గేటుకు తాళం వేశారంటూ కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎస్ఆర్‌టీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.విజయరావు, అబ్రహం, రాణి, వినయ్, అవినాశ్, శామ్యూల్, ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. తాము జీహెచ్‌ఎంసీ నిబంధనల ప్రకారం పార్కు నిర్వహణను చేపడుతున్నామని, స్థానిక ప్రజలు పార్కులోకి రాకుండా తాళాలు వేసి ఉంచుతున్నామనడం సరికాదన్నారు. ఉదయం 5 గంటలకే పార్కు గేటు తెరిచి ఉంచుతున్నామని, రోజు వందల మంది వాకింగ్ చేస్తూ సేద తీరుతున్నారని పేర్కొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో సుకన్యకు బంగారు పతకం



సుల్తాన్‌బజార్, జూలై 11: ఈ నెల 3 నుంచి 8వ తేది వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన ఏషియన్ ఫసిఫిక్ ఆఫ్రికన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో తెలంగాణకు చెందిన తేజావత్ సుకన్యాబాయి బంగారు పతకాన్ని సాధించారు. 76 కిలోల పవర్ లిఫ్టింగ్ పోటీలో బంగారు పతకాన్ని సాధించి నగరానికి విచ్చేసిన సందర్భంగా ఏస్ ఇంజినీరింగ్ కళాశాలల చైర్మన్ వైవీ గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎల్ రాజు, ఎన్ఎ స్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ బి. మల్లేశం, ఫిజికల్ డైరెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ పీడీ నరేశ్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ వి. మణికంత, కళాశాల విద్యార్థులు శంషాబాద్ విమానాశ్రయంలో సుకన్యాబాయిని కలిసి ఘన స్వాగతం పలికారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మెహిదీపట్నం, జూలై 11 : నానల్‌నగర్ డివిజన్ కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో జీహెచ్‌ఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు అంటు వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్ -13 ఏఎంఓహెచ్ డాక్టర్ అనూరాధ విద్యార్థులకు పలు సూచనలను చేశారు. అంటు వ్యాధు లపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఎంసీహెచ్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన

ముషీరాబాద్, జూలై 11: ఎంసీహెచ్ కాలనీలో చేపడుతున్న డ్రైనేజీ పైపులైన్ పనులను కార్పొరేటర్ ఎం.సుప్రియాగౌడ్ గురువారం పరిశీలించారు. త్వరలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సన్మానం..

ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న అతిథులు

సుల్తాన్‌బజార్, జూలై 11 : స్టేట్ సివిల్ సర్వీస్ రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్స్ ఎంప్లాయీస్ అసో సియేషన్‌ల ఆధ్వర్యంలో గురువారం హనుమాన్‌టేక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానించారు. అసోసియేషన్‌ల చైర్మన్ ఎం.సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విర మణ చేసిన శ్రీశైలం ప్రాజెక్టు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ ఏవీ రామప్రసాద్, నల్గొండ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్ట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శ్రీనివాస్‌లను సన్మానించి వారి సేవలను కొనియాడారు. జాయింట్ కలెక్టర్లు చంద్రారెడ్డి, డాకట్టి రాజారాం, హౌసింగ్ బోర్డ్ సెక్రటరీ రాజేశం, గౌరవ చైర్మన్ లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ టి. మాణిక్యలరావు, సలహాదారులు ఏ రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌లు భాస్క ర్, జి ప్రభాకర్, జగన్మోహన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ సెక్రటరీ సత్యవాణి, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల స్కీమ్ కొనసాగించాలి : బాలకృష్ణ

చిక్కడపల్లి,జూలై 11 : ఉచిత చేప ప్లిలల స్కీమ్‌ను కొనసాగించాలని, మత్స్య సొసైటీ అకౌంట్లలో నగదు జమ చేయాలని తెలంగాణ మత్స కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లల బాలకృష్ణ డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం అధ్యక్షుడు గోరెంకల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాదిరిగా ఉచిత చేప ప్లిలల పంపిణీ కార్యక్రమాని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. మత్స్య కారుల రాష్ట్ర స్థాయి చైతన్య సభలు ఇబ్రహీంపట్నంలో ఆగష్టు 29,30, 31 తేదీలలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్య్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొప్పు పద్మ, ముఠా విజయ్, శంకర్, వెంకట్, బోడంకి చందు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణపై అవగాహన కల్పించాలి

చిక్కడపల్లి, జూలై 11: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 ఆధ్వర్యంలో ' గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఎన్.రిషికాంత్ మాట్లాడుతూ.. జనాభా నియంత్రణపై అవగాహన పెంపొందించాల్సిన అసవరం ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కుమారస్వామి, డాక్టర్ ముదిగొండ భవని, కవిత, అన్నపూర్ణ డాక్టర్ బండ్ల శ్రీధర్ పి. మాధవి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

రవీంద్రభారతి, జూలై 11 : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని తెలంగాణ యాంటి నార్కోటిక్స్ ఎస్పీ సీతారాం కోరారు. తెలంగాణ నవ నిర్మాణ్ విద్యార్థి సేనా ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకై యంగ్ సైరన్ కార్యక్రమం పేరిట బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు బానిస అవుతున్న యువతకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమన్నారు. శంషాబాద్ ఏసీపీ కేఎస్ రావు, ఏసీపీ సుబ్బరామిరెడ్డి, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సునీల్‌రెడ్డి, బీఎంఆర్ లా ఆఫీసెస్ ఫౌండర్ హైకోర్టు అడ్వకేట్ మురళీధర్‌రావు, యువ నాయకులు, పీసీసీ సభ్యులు చిట్టెం అభినయ్‌రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఓంప్రకాశ్ భీష్మ పాల్గొన్నారు.

ఉప్పలూరి మల్లికార్జున శర్మ జయంతి

రవీంద్రభారతి, జూలై 11 : రవీంద్రభారతిలో డాక్టర్ ఉప్పలూరి మల్లికార్జున శర్మ జయంతి సభలో మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు పాల్గొన్నారు. మల్లికార్జున శర్మ కుమారుడు ఉప్పులూరి శ్రీనివాస శర్మ సభా సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞ శర్మ, సీనియర్ నాయకులు దయానంద్, సాహితీవేత్త రాజలింగం, వైఎస్ఆర్ యువసేనా నిర్వాహకుడు రాజశేఖర్, బ్రాహ్మణ సంఘం అధినేత రఘు రామయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్పీ నాయకుడిపై ఫిర్యాదు

మెహిదీపట్నం, జూలై 11 : సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్పీ అధికార ప్రతినిధి నాగార్జునయాదవ్‌పై కేసు నమోదు చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

ఫుడ్ సేఫ్టీ తనిఖీలు..

చిక్కడపల్లి, జూలై 11: ఇందిరాపార్క్ సమీపంలోని ఎమ్రాల్డ్ స్వీట్స్ షాప్‌లో గురువారం జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్లు స్వాతి, జంగారెడ్డి నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. ప్రమాద కరమైన కలర్స్ మిక్స్ అయిన బెల్లంను సీజ్ చేశారు. అధికారులు మాట్లాడుతూ.. స్వీట్స్ షాప్ కిచెన్‌లో దారుణమై పరిస్థితి ఉందని వారు పేర్కొన్నారు. స్వీట్ల తయారీలో మోతాదుకు మించిన ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. సీజ్ చేసిన బెల్లం ఇతర అహార పదర్థాలను ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు. వచ్చిన రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీఎస్‌ఎల్పీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏఎస్‌ఎల్‌పీ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏఎస్‌ఎల్‌పీ మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 22లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.500 అపరాధ రుసుముతో 25వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.వివరాలకు ఓ యూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

పీజీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్షా ఫీజు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ పీజీ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలి, కాలపరిమితి పూర్తైన వారికి వన్‌టైమ్ చాన్స్ అవకాశం కల్పించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. 2000 సంవత్సరం తరువాత ఆయా కోర్సుల్లో చేరినవారు సైతం తమ బ్యాక్‌లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామన్నారు. ఈ కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును వచ్చే నెల 16లోగా, రూ.500 అపరాధ రుసుముతో కలిపి 28లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్షా ఫీజుతో పాటు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని, ఈ పరీక్షలను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

రీవాల్యుయేషన్‌కు..

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంసీఏ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ మార్కుల మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 17లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 19వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, జవాబు పత్రాల నకలుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 17లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఫార్మ్ డీ, ఆరేళ్ల ఫార్మ్‌డీ ఇన్‌స్టంట్ పరీక్షలను ఈ నెల 19 నుంచి, బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 23 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పా రు.

ఎల్ఎల్ఎం జవాబు పత్రాల నకల్లకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎల్ఎల్ఎం జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎల్ఎం మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ. 1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 9లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.